# సంగ్రహణాత్మక మదింపు - 2016 - 2017
# ప్రథమ భాష - తెలుగు
# మూల్యాంకనా సూత్రాలు

**తరగతి : 7**

సాధారణ సూచనలు

1) అసిస్టెంట్ ఎగ్జామినర్స్, తప్పులను అండర్‌లైన్ చేసి చూపవలెను.

2) కరెక్ట్ ఆన్సర్‌ను (3) తోను, కానిచో (7)తోను చూపవలెను.

3) తప్పునకు 1/8 చొ॥న ఒక్కొక్క ఆన్సర్‌కు 1/2 మార్కు కంటే ఎక్కువ తగ్గించరాదు.

4) ఒకే విధమైన తప్పులను ఒక తప్పుగానే లెక్కలోకి తీసుకొనవలెను.

5) అసంగతము, అప్రస్తుతము, అధికము (Extra) అయిన ఆన్సర్ దగ్గర ఆయా పదములను వ్రాయవలెను.

6) అధికముగా (Extra) వ్రాసిన ఆన్సర్స్‌ను కూడా పరిశీలించి, మార్కులను వేసి, ఎక్కువగా మార్కులను పొందిన వానిని కౌంటింగ్ లోనికి తీసుకొని, మిగిలిన వాటికి "అధికము" (Extra) అని వ్రాయవలెను.

7) కరెక్ట్ కాని ఆన్సర్స్‌ను కొట్టివేసి మార్జిన్‌లో '0' (సున్న) లేదా (Zero) అని వ్రాయవలెను.

8) 1/4, 3/4 వంటి మార్కుల నీయరాదు.

9) 1/4, 3/4 వంటి మార్కుల నీయరాదు.

10) పాయింట్స్‌ను బట్టి తగురీతిగా మార్కుల నీయవలెను.

11) పేజీవారీ, ప్రశ్నవారీ మార్కులను ఫస్ట్ పేజీపై వ్రాసి, సమానతను పరిశీలించి, రౌండ్ ఫిగర్ చేసి అక్షరములలో (In words) వ్రాయవలెను.

---

## I. అవగాహన - ప్రతిస్పందన (24 మార్కులు)

1) పద్యపూరణం, భావం :

కలిమిగల లోభికన్నను
విలసితముగ బేద మేలు వితరణి యైనన్
చలి చెలమ మేలు కాదా
కులనిధి యంభోధికన్న గువ్వల చెన్నా!

భావం : ఓ గువ్వల చెన్నా! ధనికుడైన పిసినారి కంటే దాన గుణమున్న పేదవాడే మేలు. అనంత జలరాశి గల సముద్రుడి కంటే మంచినీరున్న గొయ్యి మేలు కదా!

(లేదా)

వనజాక్షుడు, మున్నరిగిన
'మునుపడగా నేనె యతని ముట్టెద' ననుచుం
గని మును ముట్టని వానిన్,
మును ముట్టిన వాడు నవ్వు మొనసి నరేంద్రా!

భావం : కృష్ణుడు ముందు నడుస్తుంటే చూసి ఇద్దరు బాలకులు ఎవరు కృష్ణుణ్ణి ముందుగా ముట్టుకొంటారో చూద్దామని పందెం వేసుకొన్నారు. పందెంలో, ముట్టుకోలేని వాణ్ణి చూసి ముందు ముట్టుకున్నవాడు నవ్వుతున్నాడు.

**పరచితగద్య ప్రశ్నలకు సమాధానాలు :**

2) మామయ్య శీను విషయం ఆలోచిస్తూ నడుస్తున్నాడు.

3) శీనును సీతన్నతో స్నేహం చేయవద్దని మామయ్య అంటున్నాడు.

4) నీవు ఇక నుంచి బుద్ధిమంతుడిగా ఉండాలని మామయ్య అన్నాడు.

5) ఎవరిని జన్మలో అబద్ధం ఆడకుండా చేయాలని మామయ్య అనుకున్నాడు?

(ఇటువంటి అర్థవంతమైన ప్రశ్న రాస్తే మార్కు ఇవ్వవచ్చును).

**అపరిచిత గద్య ప్రశ్నలకు సమాధానాలు**

6) బాలమురళీకృష్ణ గారు 1930, జులై 6వ తేదీన జన్మించారు.

7) పట్టాభిరామయ్య గారు వయోలిన్ ఉపాధ్యాయులుగా పని చేసేవారు.

8) బాలమురళీకృష్ణ గారు పొందిన జాతీయ పురస్కారాలు : పద్మశ్రీ, పద్మభూషణ్, పద్మవిభూషణ్.

9) బాలమురళీకృష్ణ అమ్మగారి పేరు ఏమిటి?

(ఇటువంటి అర్థవంతమైన ప్రశ్న రాస్తే మార్కు ఇవ్వవచ్చును).

**పరిచిత గేయభావం ప్రశ్నలకు సమాధానాలు**

10) సముద్రం తన గర్భంలో దాచినది బడబానలం.

11) కనిపించని భాస్కరులు ఎవరంటే సమాజాభివృద్ధికి పాటుపడి ప్రచారంలోకి రానివారు.

(ఇటువంటి భావంతో ఉన్న సమాధానం రాస్తే మార్కు ఇవ్వవచ్చును).

12) ఈ మానవ రూపంకోసం ఎన్నో పరిణామాలు జరిగాయని గేయభాగం తెలుపుతుంది.

13) సురగోళాలు దేనికోసం కూలాయి?

(ఇటువంటి అర్థవంతమైన ప్రశ్నరాస్తే మార్కు ఇవ్వవచ్చును).

**అపరచిత పద్యం ప్రశ్నలకు సమాధానాలు**

14) పూజ కంటే బుద్ధి ముఖ్యం.

15) మాట కంటే మనసు దృఢంగా ఉండాలి.

16) ఈ పద్యం వేమన శతకంలోనిది.

17) కులము కంటే ఏది ప్రధానం?

(ఇటువంటి అర్థవంతమైన ప్రశ్న రాస్తే మార్కు ఇవ్వవచ్చును).

**II. వ్యక్తీకరణ - సృజనాత్మకత (36 మార్కులు)**

18) "శిల్పి" పాఠ్యభాగాన్ని గుఱ్ఱం జాషువా రచించారు.

u వీరు 1895-1971 మధ్యకాలంలో జీవించారు.

u వీరి జన్మస్థలం వినుకొండ, గుంటూరు జిల్లా.

u గబ్బిలం, ఫిరదౌసి వీరి ఇతర రచనలు.

u కవికోకిల, పద్మభూషణ్, కళాప్రపూర్ణ, నవయుగ కవి చక్రవర్తి వీరి బిరుదులు.

(ఇటువంటి భావంతో ఉన్న సమాధానం రాస్తే మార్కులు ఇవ్వవచ్చును).

19) సర్వభూతకోటిని దయతో చూసి, ఏ పూటకాపూట దొరికినదాన్ని తిని, తృప్తిపొంది, పరబ్రహ్మం మీద మనస్సు నిలిపి, తన ఆకలిని పట్టించుకోకుండా ఇంటికి వచ్చిన అతిథి ఆకలిబాధను తీర్చిన సక్తుప్రస్థుడి లాంటి ధర్మబుద్ధి గలవాడు దానాలు చేసిన ప్రదేశంలో తిరిగినప్పుడు ముంగిస దేహం పూర్తిగా బంగారంగా మారుతుంది.

(ఇటువంటి భావంతో ఉన్న సమాధానం రాస్తే మార్కులు ఇవ్వవచ్చును).

20) u భారతదేశం సిరులు పొంగిన జీవమున్న భూమి.

u ఇది పాడి పంటలు గల భాగ్యదేశం.

u వేదాలు, వాటి శాఖలు ఇక్కడే వెలిశాయి.

u రామాయణ, మహాభారత, భాగవతాలు, వాటిని రాసిన వ్యాసమహర్షి లాంటి మునులు పుట్టిన భూమి.

u ఇది దట్టమైన చెట్లతో కూడి విస్తారమైన అరణ్యాలున్న భూమి.

u ఉపనిషత్తులు, తత్త్వ బోధన విస్తరించిన పవిత్రభూమి.

u పాండవులు, కాకతీయులు వంటి పరాక్రమ వంతులు పుట్టిన దేశం.

u తుంగభద్రా నది లాంటి పుణ్యనదులకు ఆవాసం.

u కాబట్టి శ్రీలు పొంగిన జీవనగడ్డ మన భారతదేశం.

(ఇటువంటి భావంతో ఉన్న సమాధానం రాస్తే మార్కులు ఇవ్వవచ్చును).

(లేదా)

u బృందావనంలో బలరామకృష్ణులు గోపబాలకులతో కలిసి దూడలను కాస్తూ ఆటలాడుకొంటున్నారు.

u పిల్లన గ్రోవులను ఊదుతూ వివిధ రూపాలతో సంతోషంగా గంతులు వేస్తున్నారు.

u అడవి జంతువుల్లాగా అరుస్తూ దగ్గరకు వచ్చిన జంతువలను పట్టుకోబోతున్నారు.

u సరస్సులో నీళ్లు చల్లుకుంటున్నారు.

u ఉత్తుత్త యుద్ధాలు చేస్తూ ఒకరినొకరు దొంగదెబ్బ తీసుకొంటున్నారు.

u పెద్దపెద్ద బండరాళ్లను ఎక్కి జారుతున్నారు.

u కోతులు, మునులు, గంధర్వులు, అప్సరసలు, దేవతలు, రాక్షసులు వంటి వేషాలు ధరించి వారిలాగా ప్రవర్తిస్తున్నారు.

u బెదిరిస్తున్నారు; కేకలు వేస్తున్నారు. నవ్వుతున్నారు.

u కృష్ణుని మీద పడుతూ చెట్టపట్టాలు వేసుకొని తిరుగుతూ ఆడుకొంటున్నారు.

(ఇటువంటి భావంతో ఉన్న సమాధానం రాస్తే మార్కులు ఇవ్వవచ్చును).

21. u ధర్మరాజు, సక్తు ప్రస్థుడు ఇద్దరూ దానాలు చేశారు.

u ధర్మరాజు భాగ్యవంతుడు. అతనికి కావలసినంత ధనముంది.

u సక్తు ప్రస్థుడు సామాన్యుడు. దయగల గుండె కలవాడు.

u చేలలో దొరికిన ధాన్యం వండుకొని తింటూ తన భార్య, కుమారుడు, కోడలుతో తృప్తిగా జీవిస్తున్నాడు.

u ఒకరోజు ఒక వృద్ధుడు ఆకలితో రాగా సక్తుప్రస్థుడు తన కుటుంబ సభ్యులు తినాల్సిన ఆహారం మొత్తం అతనికి పెట్టాడు.

u ధర్మరాజుది ఉన్నస్థితి. అతడు ఉన్నదాని నుండి దానం చేశాడు.

u సక్తు ప్రస్థుడిది లేని స్థితి. అయినా తన ఆకలి గురించి పట్టించుకోకుండా హృదయ పూర్వకంగా వృద్ధుని ఆకలి తీర్చాడు.

u కాబట్టి సక్తు ప్రస్థుడి దానం గొప్పది.

(ఇటువంటి భావంతో ఉన్న సమాధానం రాస్తే మార్కులు ఇవ్వవచ్చును).

(లేదా)

u నేను ఇంట్లో, బయటా తప్పనిసరిగా తెలుగులోనే మాట్లాడతాను.

u స్నేహితులతో మాట్లాడేటప్పుడు తెలుగుభాషనే ఉపయోగిస్తాను.

u ప్రాథమిక స్థాయిలో విద్యాబోధన మాతృభాషలోనే జరగాలని ప్రచారం చేస్తాను.

u అమ్మ భాషను మరువకూడదని సభల్లో, సమావేశాల్లో మాట్లాడతాను.

u తెలుగు కథల పుస్తకాలు చదివేలాగా పిల్లల్ని ప్రోత్సహిస్తాను.

u తెలుగుభాషపై జరిగే సాహితీ కార్యక్రమాలకు నాతో పాటు అనేక మందిని హాజరు పరుస్తాను.

(ఇటువంటి భావంతో రాసిన సమాధానానికి మార్కులు ఇవ్వవచ్చును).

22. u గ్రామంలోని వివిధ పనులు, వృత్తులు చేసేవారు ఒకరిపై ఒకరు ఆధారపడి బతుకుతారు.

u నిత్యం మనం వాడుకొనే కంచం, మంచం, బల్లకుండ వంటి వాటిని వివిధ వృత్తుల వాళ్లు చేయాల్సి ఉంటుంది.

u ప్రతి వృత్తీ పవిత్రమైందే.

u అన్ని వృత్తుల వాళ్లు సమాజ నిర్మాణానికి పాటుపడేవాళ్లే.

u కుండలు చేయడం, నగలు చేయడం, గొడ్డలి, గడ్డపార వంటి ఇనుప వస్తువులు చేయడం, గుంటక గొర్రు లాంటి పనిముట్లు చేయడం, ధాన్యాన్ని పండించడం లాంటి వృత్తులన్నీ ఒకదాని మీద ఒకటి ఆధారపడి ఉంటాయి.

u మన నిత్య జీవితంలో వివిధ వృత్తుల వారి సేవలు ఎంతో అవసరమవుతాయి.

u కాబట్టి సమాజ నిర్మాణానికి అన్ని వృత్తుల వాళ్లూ అవసరమే.

(ఇటువంటి భావంతో ఉన్న సమాధానం రాస్తే మార్కులు ఇవ్వవచ్చును).

(లేదా)

u కోలాటం భజన సంప్రదాయానికి చెందిన జానపద కళారూపం.

u కర్రలతో ఆడుతూ చేసే భజన ఇది.

u జట్టు నాయకుడు ఈల వేస్తూ ప్రదర్శన నడిపిస్తాడు.

u కళాకారులు ఒకరికొకరు కర్రలు తాకిస్తూ, లయ బద్ధంగా వాయిస్తూ, పాడుతూ, గుండ్రంగా తిరుగుతూ, అడుగులు వేస్తూ ప్రదర్శిస్తారు.

u తెలుగు వారి పల్లెల్లో అనాదిగా వస్తున్న కళారూపం చెక్క భజన.

u పంచెకట్టు, రంగుల తలగుడ్డ, నడుము పట్టి, కాళ్ల గజ్జెలు దీన్ని ప్రదర్శించే వారి ఆహార్యం.

u ఇత్తడి బిళ్లలున్న చెక్కలను ఒక చేతిలో పట్టుకొని ఆడిస్తూ, తాళానికి అనుగుణంగా ముందుకూ, వెనుకకూ అడుగులేస్తూ, వలయాకారంగా తిరుగుతూ భజన చేస్తారు.

u అందరూ కలసి పాటకు అనుగుణంగా ఒకేసారి ఎగరడం, కూర్చోవడం, లేవడం, గుండ్రంగా తిరగడం వంటి భంగిమలు ప్రదర్శిస్తారు.

(ఇటువంటి భావంతో ఉన్న సమాధానం రాస్తే మార్కులు ఇవ్వవచ్చును).

23) దోమలపై దండయాత్ర - కరపత్రం సూచనలు

u శీర్షిక - 1 మార్కు

u బలమైన ప్రారంభం - 1 మార్కు

u ఆకర్షణీయమైన పదజాలం - 1 మార్కు

u మనస్సుకు హత్తుకొనేలా విషయ వివరణ - 4 మార్కులు

u ముగింపు - 1 మార్కు

(లేదా)

**లేఖారచన - సూచనలు**

u ఊరిపేరు, తేది - 1 మార్కు

u సంబోధన - 1 మార్కు

u విషయం - 4 మార్కులు

u ముగింపు - 1 మార్కు

u చిరునామా - 1 మార్కు

## పార్టు-బి

24) సి

25) బి

26) ఎ

27) బి

28) ఎ

29) డి

30) సి

31) ఎ

32) సి

33) బి

34) ఎ

35) డి

36) సి

37) ఎ

38) సి

39) ఎ

40) సి

41) బి

42 & 43) అర్ధవంతమైన వాక్యాలతో పద ప్రయోగం చేస్తే మార్కులు ఇవ్వవచ్చును.